క్లుప్తంగా

ఘనంగా రథోత్సవం



సుబ్రహ్మణ్యేశ్వరస్వామి రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

కళ్యాణదుర్గం రూరల్: ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి రథోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా ఆర్యవైశ్యులు, పట్టణ ప్రజలు, భక్తులు సుబ్రహ్మణేశ్వర స్వామి ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం వివిధ హోమాలు నిర్వహించి, స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం రథోత్సవం చేపట్టారు. స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హాజరై రథోత్సవం తిలకించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యస్వామి నామసర్మరణ మార్మోగింది.

హెల్త్ కార్డుల పంపిణీ



హెల్త్ కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని గోళ్ల గ్రామంలో 80 మందికి ఆదివారం ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. పార్టీ మండల కన్వీనర్ సర్వోత్తం మాట్లాడుతూ ఆయుష్మాన్ కార్డులు నిరుపేద కుటుంబాలకు ఉపయోగకరమన్నారు. కార్యక్రమంలో జిల్లా వాణిజ్య ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రెహ్మాన్, సచివాలయ కన్వీనర్ పాతేష, రామలింగప్ప, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

హాకీలో దురదగుంట జట్టు విజయం



విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కళ్యాణదుర్గం రూరల్: ఆర్డీటీ నిర్వహించిన హాకీ లీగ్ పోటీల్లో మండలంలోని దురదకుంట జెడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులు జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా జట్టు సభ్యులను సోమవారం ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ వెంకటేశులు, పీఈటీ రాజేంద్ర ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం

రాయదుర్గం రూరల్: స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ చదువుతున్న టి.వసంతకుమార్, ఎస్. నిషార్ ఇంటర్ యూనివర్శిటీ సౌత్ జోన్ ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రఘురామమూర్తి సోమవారం తెలిపారు. ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకూ కేరళలోని యూనివర్శిటీ ఆఫ్ కాలికట్‌లో నిర్వహించే ఖోఖో పోటీల్లో ఎస్కేయూ యూనివర్శిటీ తరఫున ఈ విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక బృందం సోమవారం అభినందించారు.

నాణ్యతలేని ఎరువులు విక్రయిస్తే దుకాణం సీజ్



రికార్డులు పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ ఏఓ ధనుంజయ్య రెడ్డి

కూడేరు: నాణ్యతలేని ఎరువులు, మందులు విక్రయిస్తే, దుకాణం సీజ్ చేస్తామని క్వాలిటీ కంట్రోల్ ఏఓ ధనుంజయ్య రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆయన కూడేరులో పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువులు, మందుల నాణ్యతను, బిల్లులను పరిశీలించారు. మందులు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్పని సరిగా బిల్లు ఇవ్వాలన్నారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువకు ఎరువులు, మందులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఓ విజయకుమార్ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పనిచేయండి

- టీడీపీ, ఎల్లో మీడియా అసత్యప్రచారాలను తిప్పికొట్టాలి
- వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల ఆత్మీయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి





అనుబంధ సంఘాల్లో నియమితులైన ఉరవకొండ నాయకులను సత్కరించిన మాజీ ఎమ్మెల్యే విశ్వ, హాజరైన పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు

ఉరవకొండ: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధే మన పార్టీకి బలమని, గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్తా సైనికుల్లా పనిచేయాలని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బళ్లారి బైపాస్‌లోని దేవాంగ కల్యాణ మండపంలో సమన్వయకర్త అధ్యక్షతన పార్టీ అనుబంధసంఘాల ఆత్మీయ సన్మాన సభతో పాటు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు సభ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల, గ్రామ నాయకులు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రానికి మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రతి కుటుంబానికీ ప్రభుత్వం రూ.లక్షల్లో లబ్ధి చేకూర్చిందని, వాటిని ఆయా కుటుంబ సభ్యులకు వివరించాలన్నారు. అనంతరం ఆయన ఇటీవల అనుబంధ సంఘాల కమిటీ సభ్యులుగా ఎన్నికైన ఐదు మండలాల నాయకులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, పార్టీ ఐదు మండలాల కన్వీనర్లు సుంకన్న, బైరెడ్డి రామచంద్రారెడ్డి, మచ్చన్న, సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీలు కరణం పుష్పవతి, రమావత్‌దేవి, నారాయణరెడ్డి, నరసింహులు, పెద్దన్న, వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీలు ఏసీ పార్వతమ్మ, హనుమంతు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోనాథ్, మార్కెట్‌యార్డు చైర్మన్ సుశీలమ్మ, సర్పంచ్ లలితమ్మ, పార్టీ పట్టణ అధ్యక్షులు ఏసీ ఎర్రిస్వామి, రూరల్ సమన్వయకర్త ఓబన్న, నాయకులు త్రిలోక్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, శివలింగప్ప, ఆమిద్యాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పశువ్యాధులపై అప్రమత్తంగా ఉండండి



మాట్లాడుతున్న పశువైద్యాధికారి క్రిష్ణమూర్తినాయక్

వజ్రకరూరు: పశువులకు సోకే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి క్రిష్ణమూర్తి నాయక్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని పశు వైద్య కార్యాలయంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ పశువులకు సోకే వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉంటూ రైతులకు సూచనలు, సలహాలివ్వాలన్నారు. పశు సంరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను రైతులకు వివరించాలన్నారు. పశువుల వివరాలను తెలిపే పశుఆరోగ్య సంరక్షణ కార్డులను ప్రతి రైతుకూ అందించాలన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్లు, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

పేదల సంపూర్ణ ఆరోగ్యమే సీఎం జగన్ లక్ష్యం



రాయదుర్గంటౌన్: సీఎం జగన్ ప్రసంగం వింటున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి



బ్రహ్మసముద్రం :- వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ దాసానాయక్

రాయదుర్గంటౌన్: పేదలకు ఆరోగ్య ఆసరా అందించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శంగా నిలిచినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకూ ఉచిత వైద్యం అందించే కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రారంభించారు. కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డితో కలిసి చైర్‌పర్సన్ శిల్ప వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తిలకించారు. ఆమె మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆరోగ్యశ్రీ చికిత్స విలువ పెంచడం గొప్ప వరమన్నారు. ముఖ్యమంత్రికి ప్రతిఒక్కరూ అండగా ఉండాలన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం అధికారులకు సీఎం జగన్ సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో సిబ్బంది సీఎం ప్రోగ్రాంను వీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాలమాన్, ఈఓఆర్డీ బాలాజీ, డాక్టర్ విజేంద్ర, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: ఆరోగ్య శ్రీ సేవలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపీపీ చంద్రశేకర్ రెడ్డి, ఎంపీడీఓ దాసానాయక్ సూచించారు. సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన ఆరోగ్య శ్రీ పై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు కార్యక్రమంలో మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్, ఏఓ నందకిశోర్, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శెట్టూరు: జగనన్న ఆరోగ్య సురక్ష, వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకాలు ప్రజలకు వరమని జెడ్పీటీసీ సభ్యుడు మంజునాథ అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ' జగనన్న ఆరోగ్య సురక్ష-2 ' కొత్త ఫీచర్లతో వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకాలను ప్రారంభించారు. కార్యక్రమాన్ని జెడ్పీటీసీతోపాటు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురావురావు, వైద్య సిబ్బంది , వైఎస్సార్‌సీపీ నాయకులు వర్చువల్ విధానంలో తిలకించారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలోని గ్రీవెన్స్‌లో తహసీల్దార్ ఫణికుమార్, డాక్టర్ వేణుకార్తీకేయ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాధమ్మ తదితరులు ముఖ్యమంత్రి ప్రసంగాన్ని విన్నారు. కార్యక్రమంలో నాయకులు పోస్ట్ రామకృష్ణ, హరినాథ రెడ్డి, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, గోపి, ఏఎన్‌ఎం భారతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



శెట్టూరు: ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వింటున్న జెడ్పీటీసీ సభ్యుడు మంజునాథ, అధికారుల.

సీఎం జగన్‌ను మరోసారి ఆదరించండి



కళేకుర్తిలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కణేకల్లు: అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే సీఎం జగనన్నను మరోసారి ఆదరించాలని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి సూచించారు. మండలంలోని కళేకుర్తి గ్రామంలో సోమవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్‌పర్సన్ ఉషారాణి, సర్పంచు భాస్కర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరితో కలసి ఆయన గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేశారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయనన్ని సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్న, మన పిల్లల భవిష్యత్తు బాగుండాలన్నా మరోమారు సీఎంగా జగనన్నే కొనసాగాలన్నారు. రాబోవు ఎన్నికల్లో జగనన్నకు అందరూ అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మారెన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రకాష్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించండి

వజ్రకరూరు: మండలంలోని భూ సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి విరూపాక్షి కోరారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ గ్రామాల రైతులతో కలసి తహసీల్దార్ అనిల్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో వర్గపోరు

- టికెట్ ఎవ్వరికిచ్చినా మరో వర్గం నుంచి వ్యతిరేకత
- అంతర్మథనంలో కార్యకర్తలు



కళ్యాణదుర్గం: తెలుగుదేశం పార్టీలో అంతర్మథనం మొదలైంది. ఎన్నికలు సమీపిస్తుండటంతో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిపై అధిష్టానం మల్లగుల్లాలు పడుతోంది. టీడీపీకి బలమైన నియోజకవర్గమని ఆ పార్టీ నాయకులు చెప్పుకుంటున్నా.. 2019 ఎన్నికల్లో టీడీపీ చిత్తుగా ఓడిపోయి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఉషశ్రీచరణ్ ఘన విజయం సాధించిన విషయం విదితమే. గత ఎన్నికల్లో ఓటమి పాలైన ప్రస్తుత టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు 2024 ఎన్నికల్లో టికెట్ కోసం మరోసారి పట్టుపడుతున్నాడు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి సైతం ఈ సారి తన కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలంటూ అధిష్టానం వద్ద పావులు కదుపుతున్నాడు. ఇప్పటికే ఆయన కోడలు వరలక్ష్మి ఇంటింటికీ వెళ్లి మహిళలకు చీరలు పంపిణీ చేస్తూ ప్రలోభాలాకు తెరలేపారు. పార్టీ ఇన్‌చార్జ్‌గా తమ నాయకుడు ఉండగా వేరే ఎవరికి టికెట్ ఇస్తారంటూ ఉమా వర్గీయులు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో టికెట్ ఎవరికి ఇచ్చినా మరో వైపు వర్గం వారు వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు సన్నద్ధం అవుతున్నారు.

తారాస్థాయికి వర్గ పోరు

టీడీపీలో వర్గ పోరు తారా స్థాయికి చేరింది. ఇటీవల కళ్యాణదుర్గం నియోజకవర్గంలో టీడీపీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు బస్సు యాత్ర చేపట్టగా కుందుర్పిలో ఆ పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకుని పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. దీంతో బస్సు యాత్రలో పాల్గొన్న టీడీపీ పెద్దలు సైతం నివ్వరపోయారు. ఇంతటి స్థాయిలో ఇరు వర్గాల మధ్య వర్గ పోరు ఉంటే పార్టీ ఎలా మనుగడ సాధిస్తుందనేది ఆ పార్టీ నేతలు, కార్యకర్తల్లోనే అంతర్మథనం మొదలైంది. వారి వర్గపోరుతో కళ్యాణదుర్గంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గెలుపు ఖాయమని టీడీపీ వర్గాలు బాహాటంగా చెబుతున్నారు.

వైభవంగా కల్యాణోత్సవం



సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణోత్సవ దృశ్యం



పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

ఉరవకొండ: పట్టణంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో షష్టి వేడుకల్లో భాగంగా సోమవారం కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామికి విశేష అలంకరణతో పాటు సుబ్రహ్మణ్య, గాయత్రీ హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం అభిజిత్ లగ్నంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణోత్సవం నిర్వహించారు. వేడుకలను తిలకించడానికి మహిళలు, భక్తులు తరలివచ్చారు. అలాగే మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి హాజరై స్వామికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హోమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఈఓ అంగదాల కృష్ణయ్య, ధర్మకర్త మండలి చైర్మన్ ఎంసీ కరిబసి, కమిటీ సభ్యులు కేటీ విజయలక్ష్మి, వేమన్న, సుబ్బలక్ష్మి, శంకరయ్య, అర్చకులు దివాకర్‌శర్మ, నాగరాజుశర్మ పాల్గొన్నారు.

నేడు ఆంజనేయస్వామి రథోత్సవం

గుమ్మఘట్ట: మండలంలోని రంగచేడు గ్రామంలో ఆంజనేయస్వామి రథోత్సవం మంగళవారం నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు సోమవారం తెలిపారు. కార్తీకమాసం అనంతరం ఏటా రథోత్సవం నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

నేడు యల్లమ్మ బ్రహ్మోత్సవాలు



అలంకరణలో అమ్మవారు

కుందుర్పి: మండలంలోని నాగేపల్లిలో మంగళవారం గ్రామదేవత యల్లమ్మ బ్రహోత్సవం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం అగ్రిహోమం, మడుగు రథోత్సవం, అన్నదానం, సాయంత్రం దూళోత్సవం సందర్భంగా అమ్మవారి రథోత్సవం నిర్వహిస్తామన్నారు. రథోత్సవానికి మంత్రి ఉషశ్రీచరణ్, రాష్ట్ర వక్కళిగ కుంచిడిగ కార్పొరేషన్ డైరెక్టర్ సుజాతమ్మ తదితరులు హాజరవుతారన్నారు.

సామాజిక తనిఖీ గ్రామసభ రచ్చరచ్చ

కణేకల్లు: మండలంలోని మాల్యంలో సోమవారం నిర్వహించిన సామాజిక తనిఖీ (ఉపాధి హామీ పనులపై) గ్రామ సభ రచ్చరచ్చ అయ్యింది. ఏపీఓ సుధాకర్, టెక్నికల్ అసిస్టెంట్ ఆదినారాయణ, డీఆర్పీ నరేంద్ర తదితరులు గ్రామసభ ప్రారంభించగా... 2021లో చేసిన ఉపాధి పనులకు కూలి డబ్బులు రాలేదని పలువురు కూలీలు అధికారులను ప్రశ్నించారు. 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకు జరిగిన పనులపై సోషల్ ఆడిట్ చేస్తున్నామని 2021 పనులపై ఆడిట్ ఎప్పుడో పూర్తయ్యిందని.. ఇప్పుడడిగితే ఎలా అని అధికారులు కూలీలకు నచ్చచెప్పారు. తమకు కూలి సొమ్ము రాకపోవడానికి పూర్వపు ఫీల్డ్ అసిస్టెంట్, ప్రస్తుత ఈశ్వరస్వామి దేవాలయ ధర్మకర్త హంపన్నగౌడ్ కారణమంటూ బాధితులు వాపోయారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచు పాటిల్ బ్రహ్మానందరెడ్డి బాధితుల పక్షాన వకాల్తా పుచ్చుకుని అక్కడే ఉన్న పూర్వపు ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. కూలీల డబ్బులు రాకపోవడానికి నేను బాధ్యుడుని కానని హంపన్నగౌడ్ సమాధానమిచ్చాడు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకొంది. ఇరువురు పరస్పరం కొట్టుకొనే వరకూ రావడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికులు జోక్యం చేసుకొని ఇరువుర్ని శాంతింప చేసి అక్కడి నుంచి పంపించేశారు.

అక్కమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ట



అలంకరణలో అక్కమ్మ దేవతలు

కూడేరు: మండలంలోని అరవకూరులో నూతనంగా నిర్మించిన ఆలయంలో వేదపండితులు సోమవారం అక్కమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. తొలుత ఆలయం వద్దకు అమ్మవారి విగ్రహాలను మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం నవరత్న స్థాపన, యంత్ర స్థాపన పూర్ణాహుతి చేపట్టి విగ్రహ ప్రతిష్ట, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

పకడ్బందీగా ఓటరు జాబితా

- అందుబాటులో లేని ఓటర్లకు నోటీసులు
- దొంగ ఓట్లు కాపాడుకునేందుకు టీడీపీ కుయుక్తులు

రాయదుర్గం: తప్పుల్లేని ఓటరు జాబితా తయారీకి భారత ఎన్నికల కమిషన్ శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. బీఎల్‌ఓలను ఇంటింటికీ పంపి డబుల్ ఎంట్రీలు, మృతులు, శాశ్వత వలస దారులను గుర్తించారు. ఈ క్రమంలో ఫారం-బీ ద్వారా ఇటీవల రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ పరిధిలో సుమారు 37,272 మందికి పైగా నోటీసులు జారీ చేశారు. ఓటు ఉంచాలా..? లేక తొలగించాలా..? తేల్చుకోవాలంటూ హెచ్చరించారు. ఇందులో 50 శాతం నోటీసులకు ఎలాంటి స్పందన కనిపించలేదు. నోటీసులు తిరిగి కార్యాలయానికే వచ్చి చేరాయి. అలాంటి జాబితాను ఆర్‌ఓల పర్యవేక్షణలో సిద్ధం చేసి జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకెళ్లారు. మరోమారు సమగ్రంగా విచారణ జరిపి వాటిపై సరైన నిర్ణయం తీసుకునేలా కసరత్తు ముమ్మరం చేశారు.

37,272 ఫారం-7 క్లైంలపై క్షుణ్ణంగా విచారణ

రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో గత డిసెంబర్ నుంచి ఈ నెల 9 దాక ఫారం-6 క్లెయిలు 43,265, ఫారం-7 క్లెయిలు 37,272, ఫారం-8 క్లెయిలు 44,024 మొత్తం 1,24,651 క్లెయిలు నమోదయ్యాయి. వీటిలో ప్రధానంగా ఫారం-7 క్లెయిల పై క్షుణ్ణంగా విచారణ చేపట్టారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక ఓటరు జాబితా నుంచి తొలగించేలా కార్యచరణ మొదలుపెట్టారు. ఈ విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వీటిలో ఫారం-బి ఒక్కటే సుమారు 5 వేలకు పైగా ఉంటాయని అధికారుల అంచనా ద్వారా తెలిసింది.

టీడీపీ హయాంలో దొంగ ఓట్లు..

టీడీపీ హయాంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని దొంగ ఓట్లను ఇష్టారాజ్యంగా చేర్చారన్నది సర్వాత్రా అభియోగం. రాయదుర్గం నియోజకవర్గంలో ఎక్కువ శాతం దొంగ ఓట్లు బొమ్మనహాళ్ మండలంలో ఉన్నట్లు ఆరోపణ. మన రాష్ట్రంలో కోస్తాతో పాటు కర్ణాటకలో బళ్లారి, తెలంగాణలో హైదరాబాద్ ప్రాంతాల్లో స్థిరపడ్డ సెటిలర్ ఓటర్స్ జాబితాలో దర్శనమిస్తున్నాయి. ఇలాంటి వారి ఓట్లు తొలగించాలని వైఎస్సార్‌సీపీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తే, కాపాడుకునేలా టీడీపీ కుయుక్తులు పన్నుతోంది. ఆ ఓట్లు తొలగిస్తే తమ భవిష్యత్తు ప్రశ్నార్థకమౌతుందనే ఆందోళన పచ్చ నాయకుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ కారణంగా ఎక్కడికక్కడ ఆర్‌ఓలకు వినతి పత్రం అందిస్తూ ఓట్లు తొలగిపోకుండా కాపాడుకునే కుట్రకు తెరలేపారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ ప్రాంతాల్లో 90,000 నుంచి లక్ష వరకు బోగస్ ఓట్లు ఉంటాయనేది రాజకీయ నాయకుల అనుమానం.



ఓటరు జాబితాపై విచారణ చేస్తున్న బీఎల్‌ఓలు

నిబంధనలే ప్రామాణికం



దరఖాస్తుల పరిశీలనలో నిబంధనలకే పెద్దపీట వేస్తాం. ఎన్నికల కమిషన్ ఆదేశాలనే ప్రామాణికంగా తీసుకుంటాం. తప్పుల్లేని ఓటరు జాబితా తాయారు చేయాలన్నదే లక్ష్యం. రాజకీయ పార్టీలు ఫిర్యాదులు చేసిన ఓటర్లపై బీఎల్‌ఓలతో ఒకటికి రెండు సార్లు విచారణ చేయిస్తాం. ఏమైనా లోపాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. నోటీసులు జారీచేసినా వెనక్కి వచ్చిన వాటిపై సరైన నిర్ణయం తీసుకుంటాం. ఎక్కడా చిన్న పొరపాటుకు తావివ్వకుండా ముసాయిదా తయారు ప్రక్రియ పూర్తిచేస్తాం. – కరుణకుమారి, ఆర్‌ఓ, రాయదుర్గం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కణేకల్లు: కణేకల్లు శివారులోని షిరీడీసాయిబాబా ఆలయం వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు ఎర్రిస్వామి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల కథనం మేరకు.. తుంబిగనూరు గ్రామానికి చెందిన ఎర్రిస్వామి కారులో కణేకల్లుకు వస్తున్న సమయంలో షిర్డిసాయిబాబా ఆలయం వద్ద తనముందున్న ట్రాక్టర్‌ను ఢీ కొన్నాడు. ఘటనలో అతని తలకు బలమైన దెబ్బలు తగిలాయి. పోలీసులు అతడిని ప్రభుత్వాస్పత్రికి తరలించగా.. వైద్యులు అనంతపురానికి రెఫర్ చేశారు.